# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 113 ప్రకాశం, శుక్రవారం 23- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా....ఎర్రగొండపాలెం:**
పార్టీ క్యాడర్ రిజిస్ట్రేషన్ డిజిటలైజేషన్ లో భాగంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ తాడిపత్రి చంద్రశేఖర్ , ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు మాజీ-ఝావీజ చైర్మన్ మూర్తి రెడ్డి , కేడర్ రిజిస్ట్రేషన్ డిజిటలైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ రాష్ట్ర సెక్రటరీ ( పోలింగ్ విభాగం ) శ్రీ పత్తి రవిచంద్ర, రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రటరీ షేక్.నూర్ అహ్మద్ ( బుజ్జీ) , జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి , ✕ు రాష్ట్ర కార్యదర్శి జాబిబుల్లా, నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షులు ఒంగోలు సుబ్బారెడ్డి , నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లు ముజీబ్ , సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...నిమార్కాపురం జిల్లా**....నిరాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు..నినిమార్కాపురం జిల్లా కనిగిరి లో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, కెవి రమణారెడ్డి, రాష్ట్ర వాలంటరీ విభాగం కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వై వెంకటేశ్వరరావు, వైకాపా మాజీ మండల అధ్యక్షులు జి శ్రీనివాసులు, ఆర్యవైశ్య యువ నాయకులు తాతా సత్యనారాయణ తదితరులు..నిఈ సందర్భంగా నాయకులతో నియోజకవర్గంలోని పలు రాజకీయ అంశాలను చర్చించిన వై వి సుబ్బారెడ్డి.....

## రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**లింగసముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**మండలంలోని పెంట్రాల నుంచి మొగిలిచర్ల పోతున్న క్రమంలో గొల్లపాలెం ఆర్ ఆర్ పాలెం మధ్యలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మొగిలిచర్ల గ్రామానికి చెందిన మాజీ డీలర్
పల్లాల రామ్మూర్తి రెడ్డి మృతి చెందారూ.ఆర్ ఆర్ పాలెం చెందిన మరొక వ్యక్తిని వైద్య సేవల నిమిత్తము హాస్పిటల్ తరలించారు.ఆర?ర్ పాలెం యాక్సిడెంట్ ఒకరు సంఘటన స్థలంలో మృతి చెందగా,మరొకరు కందుకూరు ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు.



# గ్రామీణ జీవన ప్రమాణాల మెరుగుదల

**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**వికసిత్ భారత్ సాధన కోసం గ్రామీణ జీవన ప్రమాణాల మెరుగుదల, గ్రామ--నగర వలస నియంత్రణ స్థిరమైన గ్రామ అభివృద్ధి: మహారాష్ట్ర తమిళనాడు నుండిఆధారాలు
సారాంశం వికసిత్ భారత్ లక్ష్య సాధనలో స్థిరమైన గ్రామాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ అధ్యయనం గ్రామస్థాయిఉత్పత్తి--వినియోగ విధానం, స్వయం ఉపాధి ద్వారా ఆదాయ సృష్టి, పోస్టాఫీస్ పునరావృత డిపాజిట్ పొదుపు పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ, దోమల నివారణకు శాస్త్రీయ డ్రైనేజ్ వ్యవస్థలు, భూగర్భ జలాల పునరభివృద్ధి, యూకలిప్టస్ పొగాకు వంటి పర్యావరణానికి హానికరమైన పంటల తొలగింపు, ఆరోగ్య సేవలు, విద్య, పాల ఉత్పత్తి, బాల పోషణ, రవాణా సౌకర్యాలు, కోల్డ్ స్టోరేజ్ కేంద్రాలు మరియు ఎగుమతి ప్రమాణాల గ్రామీణ ఉత్పత్తులను కలిగి ఉన్న సమగ్ర గ్రామాభివృద్ధి నమూనాను ప్రతిపాదిస్తుంది.
గ్రామాలలో జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడు గ్రామ--నగర వలసలు గణనీయంగా తగ్గుతాయని ఈ అధ్యయనం స్పష్టంగా చూపిస్తుంది. మహారాష్ట్ర , తమిళనాడులో విజయవంతమైన గ్రామాల ఉదాహరణలు గ్రామ స్వావలంబన, ఉపాధి భద్రత సామాజిక సంక్షేమం ద్వారా నగరాలపై ఒత్తిడి తగ్గి, దేశ ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుందని నిరూపిస్తున్నాయి.
పరిచయం (
భారతదేశ ఆర్థిక వ్యవస్థలో గ్రామీణ ప్రాంతాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. అయితే ఉపాధి అవకాశాల లేమి, నీటి కొరత, ఆరోగ్య మరియు విద్యా సౌకర్యాల కొరత, పరిశుభ్రత లోపం వలన గ్రామాల నుండి పట్టణాల వైపు పెద్ద ఎత్తున వలసలు జరుగుతున్నాయి ŀ1ŀ. ఈ వలసలు పట్టణాల్లో అధిక జనసాంద్రతకు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలహీనతకు కారణమవుతున్నాయి.
మహారాష్ట్రలోని రాలేగణ్ సిద్ధి గ్రామం జలవనరుల నిర్వహణ, సమాజ క్రమశిక్షణ ప్రజల భాగస్వామ్యంతో ఎండబారిన గ్రామం నుండి ఆదర్శ గ్రామంగా మారింది. హివ్రే బజార్ గ్రామం నీటి వినియోగ నియంత్రణ, పంటల మార్పు, పాల ఉత్పత్తి ద్వారా స్వావలంబన సాధించి గ్రామ--నగర వలసలను పూర్తిగా నిలిపివేసింది
తమిళనాడులోని ఓడంతురై గ్రామం పునరుత్పాదక శక్తి వినియోగంతో ఆదాయాన్ని సృష్టించి గ్రామ సంక్షేమానికి వినియోగించింది
ఫలితాలు ,చర్చ
గ్రామీణ జీవన ప్రమణాల మెరుగుదల
స్థిరమైన అభివృద్ధి చర్యల ద్వారా గ్రామాలలో ఉపాధి, ఆదాయం , ఆహార భద్రత గణనీయంగా మెరుగుపడ్డాయి. పట్టిక--1లో అభివృద్ధికి ముందు తర్వాత పరిస్థితుల తేడాను చూపించారు. స్వయం ఉపాధి ద్వారా ఆదాయ సృష్టి
వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఆహార ప్రాసెసింగ్, హస్తకళలు, పునరుత్పాదక శక్తి రంగాల్లో స్వయం ఉపాధి గ్రామీణ ఆదాయానికి ప్రధాన ఆధారంగా మారింది.పోస్టాఫీస్ ఆర్ డిద్వారా ఆర్థిక క్రమశిక్షణ
నెలవారీ పోస్టాఫీస్ పునరావృత డిపాజిట్ పథకాలు గ్రామ ప్రజల్లో పొదుపు అలవాటును పెంచి ఆర్థిక భద్రతను కల్పిస్తాయి.
పర్యావరణ స్థిరత్వం పంటల మార్పుయూకలిప్టస్, పొగాకు వంటి భూగర్భ జలాలను అధికంగా వినియోగించే పంటలను తొలగించి మిల్లెట్లు, తోటపంటలు ప్రవేశపెట్టడం ద్వారా నేల సారత మరియు నీటి లభ్యత పెరుగుతుంది..



డ్రైనేజ్ వ్యవస్థలు, భూగర్భ జలాలు ఆరోగ్యం
శాస్త్రీయ డ్రైనేజ్ వ్యవస్థల వల్ల నీరు నిల్వ ఉండక దోమల పెరుగుదల తగ్గి, మలేరియా డెంగీ వంటి వ్యాధులు నియంత్రించబడ్డాయి. వర్షపు నీటి సంరక్షణ వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి.
గ్రామీణ ఆరోగ్య సేవలు
గ్రామ స్థాయిలో ఆసుపత్రులుప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పడటం వల్ల ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుంది.
పాల ఉత్పత్తి, బాల పోషణ
పాడి పరిశ్రమ ద్వారా రైతులకు స్థిర ఆదాయం లభించడమే కాకుండా పిల్లలకు పోషకాహారం అందుబాటులోకి వస్తుంది.విద్య నైపుణ్యాభివృద్ధి
గ్రామ పాఠశాలలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు గ్రామ యువతకు స్థానిక ఉపాధి అవకాశాలు వస్తాయి.
రవాణా, కోల్డ్ స్టోరేజ్ మార్కెట్ ప్రాప్యత
మెరుగైన రహదారులు, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు వ్యవసాయ ఉత్పత్తుల నష్టాన్ని తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచుతాయి.
సామాజిక సంస్థలు, క్రమశిక్షణ పాలనఆలయాలు, గ్రామ సంఘాలు ప్రజల్లో క్రమశిక్షణ, అంకితభావం సామాజిక ఐక్యతను తీసుకువస్తుంది
గ్రామ--నగర వలస నియంత్రణ
గ్రామాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడితే ప్రజలు పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. హివ్రే బజార్ రాలేగణ్ సిద్ధి గ్రామాల్లో వలసలు దాదాపు శూన్యానికి చేరాయి.
ముగింపు
ఈ అధ్యయనం గ్రామీణ అభివృద్ధికి సమగ్ర దృష్టికోణం అవసరమని నిరూపిస్తుంది. ఉపాధి, ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక క్రమశిక్షణ ,మౌలిక సదుపాయాల మెరుగుదల గ్రామ--నగర వలసలను నియంత్రించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఇది వికసిత్ భారత్ సాధనకు పునాది వేస్తుంది.మనమే అన్ని చేసుకుందాం, మన కాళ్ళ మీద మనము నిలబడదాం. మన గ్రామం లోనే అన్ని తయారు చేసుకుందాం దేశాన్ని కాపాడుదాం.
సూచనలు భారత ప్రభుత్వం, గ్రామీణ అభివృద్ధి నివేదిక, 2020.,రాలేగణ్ సిద్ధి గ్రామ అభివృద్ధి నమూనా, మహారాష్ట్ర, 2024.హివ్రే బజార్ గ్రామం -- నీటి నిర్వహణ వలస నియంత్రణ, 2024., ఓడంతురై గ్రామం, తమిళనాడు -- పునరుత్పాదక శక్తి ఆధారిత అభివృద్ధి, నీతి ఆయోగ్, వికసిత్ భారత్ఏ2047, 2023.

## పొగాకులో ఉత్తమ యాజమాన్య పద్ధతుల పై శిక్షణ కార్యక్రమం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** లింగ సముద్రం,పొగాకు బోర్డు కందుకూరు రెండవ వేలం కేంద్రం పరిధిలోని విశ్వనాథపురం గ్రామంలో పొగాకు లో పాటించవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులు పై సమగ్ర సస్య రక్షణ, ఎరువులు యాజమాన్యం, ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్ పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన వంటి అంశాలపై రైతులకు , సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలి అన్నారు. గ్రేడింగ్ సమయం లో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్ధాలను అందులో వేయాలని చెప్పారు. బారన్ లో కురోమీటర్ వాడాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు ఇంకా బ్యారెన్ లో క్యురింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. అనంతరం పొగాకు తోటలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజా గోపాల్ , ఐటీసీ మేనేజర్ విజయ్ కుమార్ , జిపిఐమేనేజర్ ఉన్నశీ శ్రీనివాస్ పోలిశెట్టి కంపెనీ ప్రతినిధి రామాంజనేయులు పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఈడీ ముందు తన పేరు ప్రస్తావించారేమోనని జగన్ కలవరపడుతున్నారన్న కేశవ్

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 22,** జగన్ పై ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ విచారణలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ విచారణలో ఏం చెప్పారోనన్న భయంతో జగన్ కలవరపడుతున్నారని అన్నారు. ఈ కేసులో ఈడీ ముందు విజయసాయి తన పేరును ఎక్కడ ప్రస్తావించారో అన్న ఆందోళనతోనే జగన్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ప్రశాంతత కోల్పోయిన జగన్ తన వ్యక్తిగత భయాన్ని ప్రజల బాధగా చిత్రీకరిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. క్రెడిబిలిటీ లేని వ్యక్తి క్రెడిట్ చోరీ అంటూ మాట్లాడటం హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు. తన బురదను ఎదుటివారిపై చల్లే ప్రయత్నాలు జగన్ ఇంకా మానలేదన్నారు.పాసు పుస్తకాలపై రూ.700 కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి తన ఫొటోలు వేసుకునే హక్కు జగన్ కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.



# సిబ్బంది పురోగతిని సాధించాలి!

## ఎంపీడీవో వై శంకర రావు



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని బడే వారి పాలెం గ్రామ సచివాలయం ను ఎంపీడీవో వై.శంకర రావు గురు వారం తనిఖీ చేశారు. చుశీడి సచివాలయము పరిశీలన,ఇంటి పన్ను వసూలు, యు ఎఫ్ ఎస్ సర్వే, సిటిజన్ ఈ కె వై సి తదితర వాటిని గురించి సదరు సర్వే లను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందినీ ఆదేశించారు. ఇంటి పన్నుచాలా వెనుక బడి ఉందని పబ్లిక్ అందుబాటులో వున్న సమయంలో ఇళ్ల వద్దకు వెళ్లి వసూలు చేయాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశామని చెప్పారు.

# మద్యం తాగి ట్రాక్టర్ నడిపిన డ్రైవర్ కి జైలు శిక్ష




**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....** కొమరోలు మండలంలో, ఎస్సై నాగరాజు మద్యం తాగి ట్రాక్టర్ నడిపిన ట్రాక్టర్ డ్రైవర్ కు గిద్దలూరు కోర్టు వారు రూ.15,000 జరిమానా తో పాటు వారం రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో మద్యం తాగినట్లు గుర్తించి గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి భరత్ చంద్ర ట్రాక్టర్ డ్రైవర్ కు జరిమానా జైలు శిక్ష విధించారు.
ఇట్లు..
కొమరోలు ఎస్సై..
నాగరాజు..

# క్రెడిట్ కార్డ్ బాదుడుకు బ్రేక్ పడేనా?

## వడ్డీ రేట్లపై పరిమితి విధించాలని పురందీశ్వరి డిమాండ్!



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 22,** దేశంలో క్రెడిట్ కార్డ్ వినియోగదారులపై బ్యాంకులు విధిస్తున్న భారీ వడ్డీ రేట్లు, పెనాల్టీ ఛార్జీలపై బిజెపి ఎంపీ దగ్గుబాటి పురందీశ్వరి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు క్రెడిట్ కార్డ్ బకాయిల చక్రబంధంలో చిక్కుకోకుండా ఉండేందుకు తక్షణమే ఆర్‌బీఐ (=దీ×) మార్గదర్శకాలకు అనుగుణంగా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా నిబంధనల పేరుతో బ్యాంకులు వసూలు చేస్తున్న అదనపు ఛార్జీలు ప్రజల ఆర్థిక స్థితిగతులను దెబ్బతీస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.
భారతదేశంలో ప్రస్తుతం క్రెడిట్ కార్డ్ వడ్డీ రేట్లు విపరీతంగా ఉన్నాయని, ఇవి వార్షికంగా 24 శాతం నుండి 48 శాతం వరకు వసూలు చేయబడుతున్నాయని పురందీశ్వరి ఈ సందర్భంగా ఎత్తి చూపారు. కొన్ని బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలైతే ఏకంగా 55 శాతానికి పైగా వడ్డీని, అదనంగా భారీ పెనాల్టీలను విధిస్తున్నాయని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇంతటి భారీ స్థాయిలో వడ్డీ వసూలు చేయడం వల్ల వినియోగదారులు అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారని, ఇది ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆమె విశ్లేషించారు.

# ఆర్టీసీ సిబ్బందికి వైద్య పరీక్షలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** జాతీయ భద్రత మాసోత్సవం లో భాగముగా హరిణి ప్రజా వైద్యశాల , సాయి తేజ అడ్వాన్స్డ్ లాప్రా స్కోపిక్ సర్జికల్ సెంటర్ ఆధ్వర్యం లో ఉచిత మెగా వైద్య శిబిరము గురువారం జరిగింది.సుమారు 75 మంది పాల్గొని వారి యొక్క ఆరోగ్య పరీక్షలను చేశారు. ఆర్టీవో ఆధ్వర్యం లో సేఫ్టీ సమావేశము జరిగింది. ఈ కార్యక్రమంలో నాగ లక్ష్మి డాక్టర్ శ్రీ తన్నీరు మల్లిఖార్జున , డాక్టర్ నేరేళ్ళ ధర్మ తేజ , డిపో మేనేజరు రాపూరు శ్రీనివాసులు , అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ యన్.వి.యా. ఆర్. లక్ష్మి అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ప్రసాద్ , డిపో సిబ్బంది పాల్గొనారు.

# మంత్రి పయ్యావుల కేశవ్ తో షేక్ హాజీ గౌస్ భేటీ



**పామూరు ,జనవరి 22, క్రైం కౌంటర్** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన పార్టీ శిక్షణ తరగతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పామూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ మంత్రి పయ్యావుల కేశవ్?ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో పామూరు మండలం లో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరాన్ని నేతలు ప్రస్తావించినట్లు సమాచారం.పార్టీ శిక్షణ తరగతుల ద్వారా నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం ద్వారా ప్రజల్లో టీడీపీపై మరింత విశ్వాసం పెంచేలా పని చేయాలని మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ స్మారక క్రికెట్ పోటీల్లో రెవెన్యూ జట్టు విజయం

**విజేతలకు తహసీల్దార్ ఆర్. వాసుదేవరావు చేతుల మీదుగా మేమంటో ప్రదానం**



**పామూరు,జనవరి 22, క్రైం కౌంటర్** ఎన్టీఆర్ స్మారక ఆటల పోటీలలో భాగంగా సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని నరమారాళ్ల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు క్రీడాభిమానుల మధ్య ఉత్సాహంగా సాగాయి. రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్?లో పామూరు మండలం రెవెన్యూ అధికారుల జట్టు ప్రతిభావంతంగా ఆడుతూ విజయం సాధించింది.ఈ సందర్భంగా నిర్వహించిన విజేతల బహుమతి ప్రదాన కార్యక్రమంలో పామూరు మండల తహసిల్దార్ ఆర్. వాసుదేవరావు ముఖ్య అతిథిగా పాల్గొని, గెలుపొందిన రెవెన్యూ అధికారులకు గుంటుపల్లి చిన్న చెంచయ్య, గుంటుపల్లి చెంచురామయ్య, టీఎన?స్వి జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు చేతుల మీదుగా మేమంటోను అందజేశారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు శాఖల మధ్య ఐక్యత, సమన్వయాన్ని పెంపొందిస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ ఎన్టీఆర్ స్మారక క్రికెట్ పోటీలు గ్రామీణ యువతను క్రీడల వైపు ఆకర్షించడంతో పాటు, పండుగ వాతావరణానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** కొత్తపట్నం మండలం లోని ఈతముక్కల గ్రామంలో నంద గోపాలరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్.టి.ఆర్. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగరాజు రాంబాబు , సర్పంచ్ మెడి కొండా సునీత , మాజీ ఎంపీటీసీ నరసింహారావు , నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనము ఢీకొని వ్యక్తి మృతి

**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిది,** పోకూరిమాల్యాద్రి,మండల పరిధిలోని బొంత వారి పాలెం శ్రీనివాస ఐటి కాలేజీ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు వివరాల్లోకెళ్తే గుంటూరు జిల్లాలోని తెనాలి మండలంలో పెద్ద రావూరి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు అతని వయసు సుమారు 23 సంవత్సరాలు ఉండవచ్చని. శాఖవరం గ్రామానికి పనులు కోసం వచ్చినట్టు పోలీసు సిబ్బంది తెలిపారు



# బీసీ హాస్టల్ పరిశీలించిన ఎంపీడీవో శంకర రావు



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి.** విద్యార్థులు మెనూ ప్రకారం అన్నీ వంటలు రుచికరంగా అందిస్తున్నారని ఎంపీడీవో వై శంకర రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను భోజనము ,వసతి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టడీ అవర్స్ ఎల?డి లైట్లు వెలుగులో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు . టాయిలెట్స్ . హాస్టల్ స్టోర్, కిచెన్ విద్యార్థుల రూమ్ లను పరిశీలించారు. 39 మంది విద్యార్థులు ఉన్నారు. ఆయన వెంట ఎం పిడి ఓ నారాయణరావు, హాస్టల్ వార్డెన్ మాలాద్రి ఉన్నారు.

# మార్కాపురంలో రిపబ్లిక్ డే పెరేడ్....

## చురుగ్గా ఏర్పాట్లు - పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...** మార్కాపురం జిల్లా కేంద్రంలో రిపబ్లిక్ డే పెరేడ్ కు సంబంధించి ఎస్వికెపి కళాశాల మైదానంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. మైదానంలో నిర్మిస్తున్న వేదికను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంత మంది పాల్గొంటారు.. ఎన్ని శకటాలు ప్రదర్శిస్తారు.. అవసరమైన సౌకర్యాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీస్లు తదితరులు పాల్గొన్నారు....

# ఆర్టీసీ సిబ్బందికి వైద్య పరీక్షలు



క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,జాతీయ భద్రత మాసోత్సవం లో భాగముగా హరిణి ప్రజా వైద్యశాల , సాయి తేజ అడ్వాన్స్ లాప్రా స్కోపిక్ సర్జికల్ సెంటర్ ఆధ్వర్యం లో ఉచిత మెగా వైద్య శిబిరము గురువారం జరిగింది.సుమారు 75 మంది పాల్గొని వారి యొక్క ఆరోగ్య పరీక్షలను చేశారు. ఆర్టీవో ఆధ్వర్యం లో సేఫ్టీ సమావేశము జరిగింది. ఈ కార్యక్రమంలో నాగ లక్ష్మి డాక్టర్ శ్రీ తన్నీరు మల్లిఖార్జున , డాక్టర్ నేరేళ్ళ ధర్మ తేజ , డిపో మేనేజరు రాపూరు శ్రీనివాసులు , అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ యన్.వి.యా. ఆర్. లక్ష్మి అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ప్రసాద్ , డిపో సిబ్బంది పాల్గొనారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




పామూరు, జనవరి 22, క్రైం కౌంటర్ పామూరులో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన గురువారం వెలుగు చూసింది. సి ఐ ఎం శ్రీనివాసరావు, ఎస్ ఐ కె అనుక్ తెలిపిన వివరాల ప్రకారం పామూరు గ్రామం నానా సాహెబ్ వీధికి చెందిన ముజ్జ సాయి కేశవ తండ్రి గిరిబాబు, వయస్సు 26 సంవత్సరాలు వ్యసనాలకు అలవాటు పడి హైదరాబాదులోని ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద అప్పుడప్పుడు కొంత గంజాయి కొనుక్కొని హైదరాబాదు నుండి పామూరు వచ్చి ఆ గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి ఒక్కొక్క ప్యాకెట్ ను 200 రూపాయలకు అమ్ముతూ వచ్చిన డబ్బులను జల్సాలకు వాడుకుంటూ ఈనెల 20వ తేదీ హైదరాబాద్ వెళ్లి గుర్తు తెలియని వ్యక్తి దగ్గర సుమారు 36 గ్రాములు గంజాయిని కొనుగోలు చేశాడు. అనంతరం పామూరుకి వచ్చిన వ్యక్తిని కందుకూరు రోడ్డు కోటిరెడ్డి ఫ్లాట్స్ జంక్షన్ దగ్గర పోలీసులు చాకచక్యంగా నిందితున్ని అరెస్టు చేసి, గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# కందుకూరు డిపో103/ ఓ ఆర్

## రూ.26..27 లక్షల ఆదాయము

## ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరిశ్రీనివాసులు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావునియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, కందుకూరు డిపోలో 103 శాతం ఓ ఆర్ తో 44 వేల కి మీ ప్రయాణించి రూ 26 ,27, 000లక్షల ఆదాయం వచ్చిందని ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు అన్నారు. జిల్లాలో కందుకూరు, ఒంగోలు, అద్దంకి డిపోలలో కెల్లా అద్దంకిలో ఓ ఆర్ 125 గా నమోదు అయిందని చెప్పారు. ఒంగోలు డిపోలో 98 శాతం ఓ ఆర్ తో 63 వేల కిలోమీటర్లు ప్రయాణించి రూ. 36, 66 000, లక్షల ఆదాయము వచ్చిందని పేర్కొన్నారు. అద్దంకి డిపో బస్సులు 28 వేల కిలోమీటర్లు ప్రయాణికుల ప్రయాణించి 125 శాతం ఓ ఆర్ తో 19,53,708 లక్షల ఆదాయశీ వచ్చిందని చెప్పారు.అవసరాలమేరకు ఆక్యుపెన్సీ ఎక్కువగా ఉన్న మార్గాలలో బస్ సర్వీసులను నడిపామన్నారు . సంక్రాంతిపండుగ సందర్భంగా ఆయా ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చిన వారు తిరుగు ప్రయాణంతో ఆర్టీసీకి ఆదాయం వచ్చిందని చెప్పారు. ట్రాపిక్ సీ ఐ ప్రసాద్, ఎంఎఫ్, సూపర్వైజర్లు, మెకానిక్ లు, డ్రైవర్లు, సిబ్బంది తదితరులు సహాయ సహకారాలను అందించడం వల్లనే డిపోకు ఆదాయము పొందామని వివరించారు. సిబ్బందికి పేరుపేరునా హృదయపూర్వక అభినందనలను ఆయన తెలియజేశారు

## సీసీ రోడ్లను ప్రారంభించిన... బొల్లా నరసింహారావు (పామూరు మండలం టిడిపి అధ్యక్షుడు)

# పామూరు మండలంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు





పామూరు,జనవరి 22, క్రైం కౌంటర్ పామూరు మండల పరిధిలోని రేగిచెట్లపల్లి గ్రామంలో గురువారం సీసీ రోడ్లను పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొల్లా నరసింహారావు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు , గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధే టీడీపీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామ ప్రజలకు దైనందిన ప్రయాణం సులభతరం అవుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో కూడా పామూరు మండలంలోని ప్రతి గ్రామంలో అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నతుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు

ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి, నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలను అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పరిషత్ సభ్యులు పూలమాలలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినీ చరిత్రలో నవశకానికి నాంది పలికారని అన్నారు. సుమారు 255 సినిమాల్లో నటించి భారత ప్రభుత్వంచే పద్మ విభూషణ్, సినీ రంగంలో ప్రతిష్టాత్మకమైన దాదా ఫాల్కే అవార్డు అందుకున్నారని అన్నారు. అక్కినేని నాగేశ్వరరావు వీరాభిమాని ఉలిచి వేద ప్రకాష్ మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమ ఉన్నంతకాలం పక్కనేని నాగేశ్వరరావు ప్రజల మనసులో చిరుస్తాయిగా ఉండాలని అన్నారు ఎన్నో సుదీర్ఘమైన పాత్రలు పోషించి తెలుగు సినీ పరిశ్రమకు కొత్త స్పీడ్ ను తీసుకు వచ్చిన ఘనత అయింది అని అన్నారు తెలుగు సినిమా పరిశ్రమలో మొదటిగా డాన్సులు ప్రవేశపెట్టిన ఘనత అక్కినేని నాగేశ్వరావు దేనని అన్నారు తెలుగు సినీ పరిశ్రమలకు ఏఎన్నార్, ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కల్లగుంట కృష్ణయ్య మాట్లాడుతూ అక్కినేని మీద ఉన్న అభిమానంతో సంస్థను స్థాపించి కొత్త కూరగాయల మార్కెట్ రోడ్ లో విగ్రహాన్ని స్థాపించడం జరిగిందని అన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 29వ తేదీ సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో సినీ సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ కి అక్కినేని అవార్డు-2026 ప్రదానం చేస్తున్నామని అన్నారు. సంస్థ గౌరవాధ్యక్షులు సీహేచ్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సినీ రంగంలో ఆయన పోషించిన పాత్రలు అజరామరంగా నిలిచాయని కొనియాడారు. దేవదాసు, ప్రేమనగర్ చిత్రాలలోని పాత్రలు ఆయన మాత్రమే చేయగలిగినవని అన్నారు. ఈకార్యక్రమంలో అక్కినేని నాగేశ్వరరావు అభిమానులు ఓరుగంటి ప్రసాద్, సింగరాజు శ్రీనివాసరావు, ఉలిచి వేద ప్రకాష్, మురళీకృష్ణ, తన్నీరు నాగరాజు, ఓగిరాల శంకర్, బ్రహ్మారెడ్డి, సత్యనారాయణ, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.



# తాగునీరే కీలకం జడ్పీ సమావేశంలో సభ్యుల మాట




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 22, మచిలీపట్నం : వేసవిలో తాగునీటి సమస్యలను తీర్చేందుకు అధికారులు సరైన విధంగా స్పందించాలని, నిధులు సకాలంలో విడుదల చేయాలని జడ్పీటీసీ సభ్యులు ముక్తకంఠంతో కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన జిల్లా పరిషత స్టాండింగ్ కమిటీ సమావే శం గురువారం స్థానిక జడ్పీ సమావేశ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కృత్తివెన్ను, గూడూరు, రెడ్డిగూడెం, కలిదిండి తదితర మండలాల జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ వేసవిలో ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిధులు విడుదల చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలన్నారు. కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెంతో పాటు ఇతర గ్రామాల్లో చెరువుల నుంచి సరఫరా చేసే తాగునీరు సక్రమంగా ఫిల్టర్ కావట్లేదని, ప్రజలు భయాందోళన చెందుతున్నారని, మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పనితీరు బాగోలేదని కృత్తివెన్ను జడ్పీటీసీ సభ్యురాలు తెలిపారు.

### అవనిగడ్డ, పామర్రు ఎంపీడీవోలపై ఫిర్యాదు

పామర్రు, అవనిగడ్డ ఎంపీడీవోలు.. ఆయా మండలాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో పాటు ఎంపీపీలు, జడ్పీటీసీలను పట్టించుకోవట్లేదని, చులకనగా చూస్తున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. పంచాయతీల్లో తీర్మానం చేసిన పనులను చేయించ కుండా జాప్యం చేస్తున్నారని, నిధులను కూడా మంజూరు చేయడంలేదని పేర్కొన్నారు. కనీస మర్యాద ఇవ్వకపోగా, పరిపాలనా అంశాలను తెలియజేయట్లేదని వివరించారు. ఎంపీడీవోల పనితీరుపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని లేకుంటే, రెండు మండలాల్లోని ప్రజాప్రతినిధులంతా ఏకమై ఏంచేయాలో అదే చేస్తామన్నారు. దీనిపై జడ్పీ సీఈవో కన్నమనాయుడు స్పందిస్తూ ఈ అంశాలపై విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### సాంఘిక సంక్షేమ శాఖ డీడీ పనితీరు బాలేదు

మొవ్వలోని బాలుర వసతి గృహాన్ని ఇటీవల సంక్రాంతి సెలవుల్లో కూలగొట్టారని, స్థానికంగా ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎలాంటి సౌక ర్యాలు లేకున్నా 95 మంది పిల్లలను అక్కడ ఉంచుతున్నారని జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు పరిశుద్ధరాజు సమావేశంలో వివరించారు. పిల్లలు ఇబ్బందులు పడుతున్న విషయంపై చెప్పేందుకు సాంఘిక సంక్షేమ శాఖ డీడీ షాహిద్‌బాబుకు ఫోన్ చేస్తే 'మీ హోదా ఏంటి?' అని అడుగుతున్నారని, ఏమైనా సమస్య ఉంటే కలెక్టర్‌తో మాట్లాడుకోవాలని ఆయన అంటున్నారని చెప్పారు. మిగిలిన సభ్యులు కూడా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మాటతీరు బాగోదని, కొన్ని సందర్భాల్లో ఫోన్ కూడా తీయడని ధ్వజమెత్తారు. ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ సమావేశానికి కూడా రాలేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌తో మాట్లాడతానని జడ్పీ సీఈవో చెప్పడంతో సభ్యులు శాంతించారు. ధాన్యం రవాణాకు సంబంధించిన బిల్లులను మంజూరు చేయించాలని సభ్యులు కోరారు. ఆయా మండలాల్లో రహదారుల అభివృద్ధి పనులను ప్రారంభించే సమయంలో, జడ్పీ నిధులతో పదో తరగతి పిల్లలకు స్టడీ మెటీరియల్ అందించే సమయంలో జడ్పీటీసీలకు కనీస సమాచారం ఇవ్వలేదని సభ్యులు పోడియం ఎదుట ఆందోళన చేశారు.

### రూ.120.34 కోట్ల ప్రారంభ నిల్వతో బడ్జెట్ ఆమోదం

జిల్లా పరిషతకు సంబంధించి 2026-27 బడ్జెట్‌ను రూ.120.34 కోట్ల ప్రారంభ నిల్వతో జిల్లా పరిషత చైర్‌పర్సన్ ఉప్పాల హారిక ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌ను సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జడ్పీతో పాటు అనుబంధ శాఖల ఆదాయం రూ.2,140 కోట్లుగా అంచనా వేశారు. ఖర్చు అంచనా రూ.2,123 కోట్లుగా ఉంటుందని అంచనాలు రూపొందించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ నిల్వ రూ.143.97 కోట్లతో ప్రారంభించామని, ఆదాయం రూ.817.82 కోట్లుగా ఉందన్నారు. ఖర్చులు పోనూ రూ.120.34 కోట్ల ప్రారంభ నిల్వతో 2026-27 బడ్జెట్‌ను రూపొందించామని జడ్పీ చైర్‌పర్సన్ తెలిపారు. జడ్పీకి స్వయంగా సమకూరే నిధుల్లో 23 శాతం అభివృద్ధి పనులకు, 15 శాతం ఎస్సీల సంక్షేమం కోసం, ఆరు శాతం గిరిజనుల సంక్షేమం కోసం, 15 శాతం సీ శిశు సంక్షేమం కోసం, తాగునీటి సరఫరాకు 12 శాతం కేటాయించినట్లు తెలిపారు.


# సినిమా



## ఐటమ్ సాంగ్స్ చేయడానికి రెడీ..

కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, విలన్ పాత్రలు చేయడానికి కూడా వెనుకాడని నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, తాజాగా తన కెరీర్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'స్పెషల్ సాంగ్స్' గురించి రష్మిక ఇచ్చిన క్లారిటీ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఐటమ్ సాంగ్స్ చేయడానికి తాను సిద్ధమేనని చెబుతూనే, దర్శక నిర్మాతలకు ఒక గట్టి షరతు విధించింది. ఆ షరతు ఏంటి? తన పెళ్లి గురించి వస్తున్న వార్తలకు రష్మిక ఇచ్చిన సమాధానం ఏంటో తెలుసుకుందాం.రష్మిక మందన్న ప్రయాణం 'ఛలో' సినిమాతో మొదలైంది. ఆ తర్వాత వచ్చిన 'గీత గోవిందం' ఆమెను యువత ఆరాధ్య దైవంగా మార్చేసింది. ఇక 'పుష్ప' సిరీస్?తో పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ స్టార్?గా ఎదిగింది. తెలుగులో మహేష్ బాబు, అల్లు అర్జున్ వంటి స్టార్ల సరసన నటించిన రష్మిక, ఇటీవల 'గర్ల్ ఫ్రెండ్' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో తనలోని నటిని మరోసారి నిరూపించుకుంది.స్పెషల్ సాంగ్స్ -- రష్మిక కండీషన్.. చాలామంది స్టార్ హీరోయిన్లు స్పెషల్ సాంగ్స్ (ఐటమ్ సాంగ్స్) లో మెరుస్తుంటారు. దీనిపై రష్మిక మాట్లాడుతూ.. "నాకు స్పెషల్ సాంగ్స్ చేయాలనే ఉంది, కానీ నాదో చిన్న కండీషన్. ఆ సినిమాలో నేనే హీరోయిన్?గా ఉండాలి, అప్పుడే స్పెషల్ సాంగ్ చేస్తాను. అయితే కొందరు స్పెషల్ డైరెక్టర్ల కోసం మాత్రం నా ఈ షరతును పక్కన పెట్టి సాంగ్స్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను" అని వెల్లడించింది. తన అభిమానులకు అన్ని జానర్లలో వినోదాన్ని అందించడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేసింది.ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్ రష్మికేనని వస్తున్న వార్తలపై ఆమె సరదాగా స్పందించింది. "అందులో ఎలాంటి నిజం లేదు, కానీ ఆ రూమర్ నిజం అవ్వాలని నేను కూడా కోరుకుంటున్నాను" అంటూ నవ్వేసింది. ఇక విజయ్ దేవరకొండతో ప్రేమ, నిశ్చితార్థం మరియు పెళ్లి గురించి అడిగిన ప్రశ్నలకు "సమయం వచ్చినప్పుడు అన్నీ చెబుతాను" అని సమాధానాన్ని దాటవేసింది.

రష్మిక చేతిలో ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. మైసా.. తెలుగులో రాబోతున్న మరో లేడీ ఓరియెంటెడ్ సినిమా. బాలీవుడ్ లో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం కాక్టెయిల్ 2. అట్లీ–అల్లు అర్జున్ ప్రాజెక్ట్ లో రష్మిక మొదటిసారి విలన్ పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఒకవైపు కమర్షియల్ సినిమాలు, మరోవైపు ప్రయోగాత్మక పాత్రలతో రష్మిక తన కెరీర్?ను అద్భుతంగా ప్లాన్ చేసుకుంటోంది. ఈ ఏడాది ఆమె పెళ్లి జరిగే అవకాశం ఉందన్న వార్తల మధ్య, సినిమాల విషయంలో ఆమె తీసుకునే నిర్ణయాలు ఎలా ఉంటాయో చూడాలి.





## జామకాయ వీరికి యమ డేంజర్.. తిన్నారో ఈ సమస్యలు ఖాయం..

ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన సూపర్?ఫ్రూట్స్?లో జామపండు ఒకటి. కేవలం రుచిలో మాత్రమే కాదు పోషకాల విషయంలోనూ ఇది మేటి. జామపండులో విటమిన్ సి, డైటరీ ఫైబర్, పొటాషియం, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఒక జామపండులో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడి, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. అధికంగా ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారు మితంగా తీసుకుంటే మేలు జరుగుతుంది. అయితే ఆరోగ్యానికి అమృతంలా పనిచేసే జామపండు.. కొంతమందికి మాత్రం ఇబ్బందులను తెచ్చిపెడుతుంది.జర భద్రం.. వీరు జామపండు తినేటప్పుడు జాగ్రత్త!

ఉబ్బరం -- గ్యాస్ సమస్య ఉన్నవారు

జామలో ఫ్రక్టోజ్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. శరీరం గ్రహించగలిగే దానికంటే ఎక్కువ విటమిన్ సి తీసుకున్నప్పుడు అది ప్రేగులలో కిణ్వ ప్రక్రియకు దారితీసి గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా నిద్రపోయే ముందు జామపండు తింటే ఈ సమస్య మరింత పెరుగుతుంది.

మధుమేహం ఉన్నవారు

జామపండు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారికి ఇది మంచిదే. కానీ అతిగా తింటే మాత్రం రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు రోజుకు 1–2 చిన్న పండ్లకు మాత్రమే పరిమితం అవ్వడం మంచిది.వంటి సున్నితమైన జీర్ణశయాంతర సమస్యలు ఉన్నవారికి జామలోని అధిక ఫైబర్ చికాకు కలిగించవచ్చు. దీనివల్ల కడుపు తిమ్మిరి, విరేచనాలు లేదా అధిక అపానవాయువు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి వారు తొక్క తీసి తినడం లేదా వండిన రూపంలో తీసుకోవడం ఉత్తమం.

తామర లేదా సున్నితమైన చర్మం

జామ ఆకులలోని కొన్ని బయోయాక్టివ్ సమ్మేళనాలు సున్నితమైన చర్మం ఉన్నవారికి అలెర్జీని కలిగించవచ్చు. దీనివల్ల చర్మం ఎర్రబడటం, దురద లేదా మంట రావచ్చు. చర్మ సమస్యలు ఉన్నవారు జామను వాడే ముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

ఎలా తింటే సురక్షితం?

జామపండును ఖాళీ కడుపుతో కాకుండా భోజనంతో పాటు లేదా స్నాక్ లాగా చిన్న భాగాల్లో తీసుకోవడం మంచిది. ఏ పండైనా మితంగా తీసుకున్నప్పుడే అది ఔషధంగా పనిచేస్తుంది. మీకు పైన పేర్కొన్న ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, జామను మీ డైట్?లో చేర్చుకునే ముందు పోషకాహార నిపుణుడిని సంప్రదించండి.



## గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం తాగే అలవాటు మీకూ ఉందా

ప్రతి ఉదయం గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలిపి తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులను దూరంగా ఉంచుతుంది. నిమ్మకాయలోని అధిక విటమిన్ సి కంటెంట్ జలుబును నివారిస్తుంది. నిమ్మకాయలో పొటాషియం కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది నరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. శరీర ఆమ్ల స్థాయిని నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. తరచుగా అనారోగ్యానికి గురికాకుండా రక్షణ కల్పిస్తుంది.

నిమ్మ నీరు దంత కుహరాలు, పంటి నొప్పి, చిగుళ్ల నొప్పి వంటి దంత సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించగలదు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం వల్ల మూత్రవిసర్జన సైతం మెరుగుపడుతుంది. ఇది శరీరం నుంచి విషాన్ని, వ్యర్థాలను తొలగిస్తుంది. అందువల్ల నిమ్మ రసం తాగడం వల్ల మెరిసే చర్మం పొందవచ్చు. ఇది జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. అజీర్ణంతో బాధపడేవారికి ఈ నిమ్మ నీరు అద్భుతంగా పనిచేస్తుంది.

అయితే ఈ నిమ్మకాయ నీటిని తప్పుడు సమయంలో, తప్పుడు మార్గంలో తాగితే ఆరోగ్యానికి విషం మాదిరి ప్రతికూలంగా పని చేస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మ నీరు తాగడం అంత మంచిది కాదు. నిమ్మ నీరు తాగడం వల్ల దంతాల ఎనామిల్ దెబ్బతింటుందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా నోటిలో పుండ్లు ఉంటే నిమ్మ నీటిని తాగడం వల్ల అవి మరింత తీవ్రతరం అవుతాయి.

విషప్రయోగం జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఎల్లప్పుడూ గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగడం మంచిది. తాగిన వెంటనే పళ్ళు తోముకోకూడదు. రోజుకు ఒకటి కంటే ఎక్కువసార్లు నిమ్మ నీరు తాగకూడదు. ఈ నీటిని నేరుగా తాగడం కంటే స్ట్రా ద్వారా తాగడం వల్ల ఎనామిల్ సురక్షితంగా ఉంటుంది. అల్సర్లు లేదా తీవ్రమైన అసిడిటీ ఉంటే ఈ నీళ్లు అస్సలు తాగకూడదు. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం మరచిపోకూడదు.

## సెలక్టర్లూ..ఇంకా ఎన్ని సెంచరీలు కొట్టాలి?

హైదరాబాద్?లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్?లో ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న హైదరాబాద్ జట్టు మొదట్లో ముంబైని గట్టిగానే దెబ్బతీసింది. కేవలం 82 పరుగులకే ముంబై 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన సర్ఫరాజ్ ఖాన్, అద్భుతమైన పోరాట పటిమను కనబరిచాడు. ఒత్తిడిలో కూడా ఏమాత్రం తడబడకుండా కేవలం 120 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. అతని ఇన్నింగ్స్?లో 9 ఫోర్లు, 4 భారీ సిక్సర్లు ఉండటం విశేషం.

సర్ఫరాజ్ ఖాన్ ప్రస్తుతం తన కెరీర్?లో అత్యుత్తమ ఫామ్?లో ఉన్నాడని చెప్పడంలో అతిశయోక్తి లేదు. గత కొద్ది నెలలుగా అతను ఆడిన ప్రతి ఫార్మాట్?లోనూ భారీ స్కోర్లు సాధిస్తున్నాడు. గతేడాది డిసెంబర్?లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ బాదిన అతను, ఆ తర్వాత విజయ్ హజారే ట్రోఫీలో గోవాపై 157 పరుగులతో వీరవిహారం చేశాడు. ఇప్పుడు మళ్లీ రంజీ ట్రోఫీలో అదే జోరును కొనసాగిస్తూ 22 జనవరి 2026న హైదరాబాద్?పై సెంచరీతో మెరిశాడు. ఈ సెంచరీతో ముంబై స్కోరును 250 పరుగుల దాటించి జట్టును సురక్షితమైన స్థితిలో నిలబెట్టాడు.

ఫస్ట్ క్లాస్ క్రికెట్?లో సర్ఫరాజ్ ఖాన్ గణాంకాలు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఇప్పటివరకు ఆడిన 61 మ్యాచ్?ల్లోనే ఇది అతనికి 17వ సెంచరీ. అంతేకాకుండా 16 హాఫ్ సెంచరీలు కూడా సాధించాడు. 60కి పైగా సగటుతో పరుగులు చేస్తున్న సర్ఫరాజ్, దేశవాళీ క్రికెట్?లో ఒక ఐకాన్?గా మారిపోయాడు. అయినప్పటికీ టీమిండియాలో రెగ్యులర్ ప్లేయర్ గా మారడానికి అతను ఇంకా పోరాడాల్సి రావడం గమనార్హం. గతంలో ఇంగ్లాండ్ సిరీస్?లో మంచి ప్రదర్శన చేసినా, సీనియర్ల రాకతో జట్టులో స్థానం కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ముందున్న 12 నెలల్లో ఆసియా గడ్డపై భారత్ సుమారు 8 టెస్ట్ మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. ఇలాంటి సమయంలో స్పిన్?ను సమర్థవంతంగా ఎదుర్కొనే సర్ఫరాజ్ ఖాన్ వంటి ప్లేయర్ ఫామ్?లో ఉండటం టీమిండియాకు పెద్ద ప్లస్ పాయింట్. కేవలం టెస్టులకే కాదు, పరిమిత ఓవర్ల క్రికెట్?లో కూడా తాను వేగంగా ఆడగలనని ఈ ఇన్నింగ్స్ ద్వారా నిరూపించాడు. సర్ఫరాజ్ నిలకడ చూస్తుంటే సెలక్టర్లు అతడిని ఇకపై విస్మరించడం దాదాపు అసాధ్యమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## .బంగ్లా స్థానాన్ని భర్తీ చేయగలదా?

టీ20 ప్రపంచకప్ 2026 ఆరంభానికి ముందే ఒక దేశం టోర్నీ నుంచి తప్పుకోవడం క్రికెట్ చరిత్రలో అరుదైన ఘటన. భారత్?లో తమకు భద్రత లేదని, తమ మ్యాచ్?లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐసీసీని కోరింది. అయితే, నిపుణుల నివేదికల ప్రకారం భారత్?లో ఎటువంటి ప్రమాదం లేదని ఐసీసీ తేల్చిచెప్పింది. జనవరి 21 వరకు ఇచ్చిన గడువులోగా బంగ్లాదేశ్ తన నిర్ణయాన్ని మార్చుకోకపోవడంతో, ఐసీసీ బోర్డు ఓటింగ్ నిర్వహించి ఆ జట్టును టోర్నీ నుంచి తొలగించాలని నిర్ణయించింది. దీంతో ర్యాంకింగ్స్, క్వాలిఫైయర్ ప్రదర్శన ఆధారంగా తదుపరి ఉత్తమ జట్టుగా ఉన్న స్కాట్లాండ్?కు ఈ అవకాశం దక్కింది.

నిజానికి స్కాట్లాండ్ జట్టు ఈసారి యూరోపియన్ క్వాలిఫైయర్లలో నాలుగో స్థానంలో నిలిచి నేరుగా అర్హత సాధించలేకపోయింది. కానీ ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఏదైనా జట్టు తప్పుకుంటే ఆ ప్రాంతం నుంచి లేదా ర్యాంకింగ్స్ ఆధారంగా మెరుగైన జట్టును తీసుకోవాల్సి ఉంటుంది. స్కాట్లాండ్ ప్రస్తుతం టీ20 ర్యాంకింగ్స్?లో 14వ స్థానంలో ఉండి, క్వాలిఫై కాని జట్లన్నింటిలో అగ్రస్థానంలో ఉంది. దీంతో బంగ్లాదేశ్ ఉన్న గ్రూప్–సి(ఇంగ్లాండ్, వెస్టిండీస్, ఇటలీ, నేపాల్?లతో కూడిన గ్రూప్)లోకి స్కాట్లాండ్ ఎంటర్ కానుంది.

స్కాట్లాండ్?కు ఇలాంటి అదృష్టం వరించడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2009 టీ20 ప్రపంచకప్ సమయంలో కూడా జింబాబ్వే జట్టు రాజకీయ కారణాలతో తప్పుకోగా, అప్పుడు కూడా స్కాట్లాండ్? జట్టుకే వైల్డ్ కార్డ్ ఎంట్రీ లభించింది. స్కాట్లాండ్ ఇప్పటివరకు 6 సార్లు టీ20 ప్రపంచకప్?లో పాల్గొంది. 2021లో సూపర్–12 దశకు చేరుకోవడమే ఆ జట్టు అత్యుత్తమ ప్రదర్శన. మొత్తం 22 మ్యాచ్?ల్లో 7 విజయాలు సాధించిన స్కాట్లాండ్, అసోసియేట్ దేశాల్లో బలమైన జట్టుగా పేరు తెచ్చుకుంది. ముఖ్యంగా 2024 వరల్డ్ కప్?లో ఇంగ్లాండ్ వంటి జట్లకు చుక్కలు చూపించిన చరిత్ర స్కాట్లాండ్ సొంతం.

బంగ్లాదేశ్ ప్రభుత్వం, బోర్డు తీసుకున్న ఈ నిర్ణయం ఆ దేశ క్రికెట్?కు పెద్ద దెబ్బ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐసీసీ నుంచి వచ్చే భారీ నిధులు కోల్పోవడంతో పాటు, భవిష్యత్తులో ఐసీసీ టోర్నీల్లో పాల్గొనడంపై కూడా ఆంక్షలు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు స్కాట్లాండ్ ప్లేయర్లు మాత్రం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. కోల్?కతా, ముంబై వేదికలుగా జరగనున్న ఈ మ్యాచ్?లలో స్కాట్లాండ్ ఏ మేరకు రాణిస్తుందో చూడాలి.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com